జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 18-6-2025 పేజీలు : 4

## రూ.8 వేలు లంచం తీసుకుంటూ
# పట్టుబడ్డ అధికారులు

కరీంనగర్ క్రైం,జూన్ 17,ప్రజాజ్యోతి: లంచం తీసుకుంటూ ఏసీబీకి ఇద్దరు పంచాయతీ రాజ్ అధికారులు చిక్కిన ఘటన మంగళవారం కరీంనగర్ లో చోటుచేసుకుంది,



4 లో..

## స్థానికంపై
# బీజేపీ గురి



**- పల్లె, పట్టణం బాట పట్టాలని నేతలకు సూచన - కేంద్ర ప్రభుత్వ పథకాలతో జనంలోకి**

కరీంనగర్ జూన్ 17 :

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రిజర్వేషన్లు, తదితర అంశాలపై చర్చించిన మంత్రివర్గం, ఏ క్షణమైనా ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ ఎన్నికల్లో సత్తా చాటి రానున్న రోజుల్లో మరింత పట్టు సాధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ అందగానే ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని అధిష్ఠానం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోం ది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుకోసం తిప్పలు పడుతోంది. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోగా రాష్ట్రంలో పార్టీని పటి ష్టం చేసేందుకు అడుగులు వేస్తోంది. పార్టీ బలోపేతం కావాలం టే ప్రధానంగా క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలను తయారు చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ స్థానిక సంస్థలైన గ్రా మపంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మునిసిపాలిటీల్లో పాగా వేసేందుకు అడుగులు వేస్తోంది. అందులో భాగంగా కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర నాయకత్వం జిల్లా స్థాయి నేతలకు సూచించింది. జిల్లాల వారీగా కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా ఇన్‌చార్జీలను కూడా నియమించింది. ఈ నేతలం తా నిత్యం స్థానిక నేతలను సమన్వ యం చేసుకుంటూ పార్టీ అభ్యర్థుల ఎంపికతో పాటు అన్ని వ్యవహారాలను పరిశీలించనున్నారు. ఇప్పటికే జిల్లా కార్యవర్గాలతో బీజేపీ ఇన్‌చార్జీలు సమావేశాలు నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

## రైతులను ఆదుకొంటున్న ప్రభుత్వం

**కాల్వశ్రీరాంపూర్, జూన్ 17:** రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దం పేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మీర్జంపేట గ్రామాలలో పలు అభి వృద్ధి పనులకు ప్రారంభోత్సాలు చేశారు. మీర్జంపేటలో 13లక్షల దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ప్రారంభించారు. పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, ప్రహరీ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనం తరం ఆయాగ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అంద జేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. ఆయా గ్రామాల్లో ఏర్పా టుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం పెట్టుబడి సాయం 9రోజులలో రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ ఎంత భూమి ఉన్న రైతుభరోసా పడుతుందన్నారు.



# విద్యార్థి నాయకుడు ఆదిత్య పై హత్యాయత్నం చేసిన గూండాలను వెంటనే అరెస్టు చేయాలి

**-ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 17, (ప్రజాజ్యోతి):** ఏబీవీపీ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పైన దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తూ స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేశ్ మాట్లాడుతూనిత్యం విద్యారంగ సమస్యలపై దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేసే ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య పై రాజ్యాంగ వ్యతిరేక గూండాలు దాడి చేయడం బాధాకరం అన్నారు .కొన్ని దుష్ట శక్తులకు మొదటి నుండి రాజ్యాంగం పైన ప్రజాస్వామ్యం పైన నమ్మకం లేదన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆదిత్య రాజ్యాంగ వ్యతిరేక శక్తుల చర్యలను ప్రశ్నించినందుకు ఆయన పైన పదునైన ఆయుధాలతో హత్యాయత్నం చేయడం దారుణం అన్నారు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పినందుకు ఆదిత్య పై హత్యాయత్నం చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆదిత్య రాజ్యాంగ బద్దంగా, ప్రజాసామ్యయుతంగా పనిచేయడమే పాపమా? అని ప్రశ్నించారు. ఎబివిపి కార్యకర్తలు ఎప్పుడూ కూడా తుపాకులకు, తాటాకు చప్పట్లకు భయపడరు. ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తుల వల్ల ఈ రాష్ట్రంలో 42 మంది కార్యకర్తలు బలి అయినప్పటికీ ఎక్కడ ధైర్యం వదలకుండా విద్యార్థి లోకం కోసం ఇంకా ఎక్కువ పని చేసే ఏకైక విద్యార్థి సంస్థ అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ అన్నారు. అలాగే వెంటనే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని కమిషనర్ గారిని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. పోలీసులకు పూర్తి సహకారం అందిస్తాం అన్నారు. ఘటన జరిగి వారం రోజులు అవుతున్నప్పటికి నిందితులు దొరకకపోవడం సిగ్గుచేటనీ మంత్రి ఇలాకాలో ఇలా జరిగిన కూడా స్పందించకపోవడం సిగ్గుమాలిన చర్య గా భావిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అన్నాడి శ్రీవర్ధన్,గోస్కుల విఙ్ఞేష్ జోనల్ ఇంచార్జి లు యోగేష్,విష్ణు వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐజేయు జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలే శివప్రసాద్ను సన్మానించిన డాక్టర్ యు కుమార్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 17:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊసన్న పల్లె గ్రామానికి చెందిన బాలే శివప్రసాద్ సూర్య దినపత్రిక విలేఖరి ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఐజేయు జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈయనను ఆర్ఎంపి డాక్టర్ యు కుమార్ మంగళవారం రోజున శాలువాతో ఘనంగా సత్కరించారు ఈయన వెంట ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్ జిల్లా నాయకుడు బందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో ఈ సీసీ ఈ డి ఏ వై. మరిము సామూహిక అక్షర భ్యాసం

**జగిత్యాల టౌన్ జూన్ 17 (ప్రజా జ్యోతి) -** అమ్మ మాట - అంగన్ వాడీ బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ స్వరూపరాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రలలో. ప్రీ స్కూల్ పిల్లలకు స్నేహపురితమైన వాతవరణంలో విద్యా అందిస్తూ వారి మానసిక ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని, మంచి అలవాట్లు, సంభాషణం, ఆట, పాట, కథ, సృజనాత్మకత, సంసిద్ధత లతో కూడినటు వంటి విద్య అందించబడుతుంది తల్లులందరు 3 సంవత్సరాలు నుండి 5 సంవత్సరాల నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి



అంగన్ వాడీ సేవలను వినియోగించుకోవాలని, పిల్లలను ప్రీ స్కూల్ కు క్రమం తప్పకుండా పంపుతున్న పిల్లల ఉత్తమ తల్లిదండ్రులకు బహుమతులు అందచేసి ఈ సంవత్సరం అంగన్వాడీలో చేరుతున్న పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హారిక,రమాదేవి, అరుణ, మరియు ఆశా వర్కర్ మీనా, తల్లులు పాల్గొన్నారు.

# ఖనిలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని , జూన్ 17 (ప్రజా జ్యోతి) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ముందస్తు 11వ అంతర్జాతీయయోగాదినోత్సవవేడుకలునిర్వహించారు. మంగళవారం సింగరేణి ఆర్జీవన్ జిఎం కార్యాలయంతో పాటురామగుండం ఏరియా1 లోని అన్ని గనులు,డిపార్ట్ మెంట్ లలో ముందస్తు సాముహిక యోగా వేడుకలు నిర్వహించారు. జియం కార్యలయంలో జరిగిన కార్యక్రమానికి జియం డి.లలిత్ కుమార్ హాజరై ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కెటాయిస్తే ఎలాంటి జబ్బులు దరిచేరవన్నారు. యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని,యోగాద్వారనేసంపూర్ణఆరోగ్యంసిద్ధింస్తుందన్నారు. యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించినదని,సంస్థలోపని చేస్తున్నఉద్యోగులువారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహింస్తున్నట్లుజిఎం చెప్పారు. ప్రపంచవ్యాప్తంగాయోగాబహుళప్రాచుర్యంపొందినేడుఆరోగ్యప్రధాయినిగా నిలుస్తున్నదని,ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగాతో ఆరోగ్యవంతులుగా ఉండాలని ఉద్యోగులచే యోగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు,సిఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్,జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు,సీనియర్ పిఓ హనుమంత రావు,ఫిరోజ్ ఖాన్, జిఎం ఆఫీస్ సిబ్బంది యోగ శిక్షకులు అన్నపూర్ణ,జ్యోతి పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో అక్షరాబ్యాస కార్యక్రమం





**కొడిమ్యాల,జూన్17,(ప్రజాజ్యోతి):** మండలం రామకిష్టాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి ఆధ్వర్యంలో మంగళవారం అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పిల్లలకు విద్యా బోధన అందించాలని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆమె చిన్నారుల తల్లులకు ప్రీస్కూల్ విద్యపై అవగాహన కల్పించారు. తదనంతరం ఇంటింటా అంగన్వాడీ కౌన్సెలింగ్ పుస్తకాన్ని ఉపయోగించి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ బాల్య సంరక్షణను గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు ఎలగుర్తి వినోద,దువ్వంతుల విజయ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చూడడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 17:** రైతులను రాజుగా చూడడం కోసం ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ మల్యాల లక్ష్మి పురం ఆరేపల్లి తారుపల్లి పెద్దంపేట్ మల్లయ్య పల్లె తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇస్తూ ఇండ్లకు ముగ్గులు పోశారు అనంతరం పలుగ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వీణ సదయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఈఎండి రహీం ఖాన్ మాజీ ఎంపీటీసీలు పోచల సదానందం గౌడ్ మొగిలి సదానందం మాజీ సర్పంచులు మాదాసి సతీష్ ఈద సత్యనారాయణ రెడ్డి తుల మనోహర్రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు రమేష్ బాలే సమ్మయ్య ఎండి మునీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత

**చొప్పదండి, జూన్ 17(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణానికి చెందిన మాచర్ల నరేష్, కట్ట శివరామకృష్ణ తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ఫోన్లను గుర్తించి మంగళవారం ఎస్ఐ నరేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా టెక్ టీం మహిళా కానిస్టేబుల్ శ్రీజను ఎస్సై అభినందించారు.




ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయాలని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి అప్పగిస్తామని ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల మైదానం కబ్జాకు యత్నం

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**

**కోనరావుపేట: జూన్.17(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాల మైదానంతో పాటు ఊర చెరువు శిఖం భూమిని కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు కొనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మండల కేంద్రంలోని సుద్దాలలో ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ఊర చెరువు శిఖం భూమిని సిరిసిల్ల గ్రామానికి చెందిన సిరిగిరి శేఖర్ తో పాటు మరికొందరు రాత్రి సమయాన నెంబరు లేని ట్రాక్టర్ తో చదను చేయగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు రాత్రి వేళలో వెళ్లి అడ్డుకోవడంతో గొడవకు దిగగా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ట్రాక్టర్ ను స్టేషన్కు తరలించారు రాత్రి వేళలో సిరిగిరి శేఖర్ ఎలాంటి అనుమతి లేకుండా భూమిని కబ్జా చేయడంతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.



## బాధిత కుటుంబాలను పరామర్శ

**పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ..**



**ముత్తారం జూన్ ,17 (ప్రజా జ్యోతి):** మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెల్కల కాంతయ్య, అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సల్పాల రాజయ్య మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, వేల్పూరి సంపత్ రావ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య,మాజీ ఎంపీటీసీలు నెత్తెట్ల భారతలక్ష్మి-కొమురయ్య,బండ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్, సల్పాల తిరుపతి బైరి రాజు, మేకల ఓదెలు ,చెల్కల ఓదెలు,చెల్కల సుకుమార్,సంగెం వెంకట్రాజం, బత్తుల రాజయ్య, మల్లయ్య,చెల్కల కిషన్,ఇట్టం గట్టయ్య, నెత్తెట్ల శ్రావణ్,ఒల్లేపు మొగిలి,సిరారపు నరేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు..

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**వీణవంక జూన్ 17:(ప్రజాజ్యోతి):** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో తెల్లవారుజామున మానేరు వాగు నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్ 02 యు బి5042 నెంబరు గల ట్రాక్టర్ను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని రాజ్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

## మూతపడిన బడిని పునః ప్రారంభించిన విద్యాధికారిణి శోభారాణి

**వీణవంక జూన్ 17:(ప్రజాజోతి):** వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలోని గత సంవత్సరం మూతపడిన ఎంపియుపిఎస్ పాఠశాలను మండల విద్యాధికారిణి శోభారాణి ముఖ్యఅతిథిగా హాజరై,మంగళవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్ శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం నాణ్యమైనటువంటి విద్యను అందిస్తున్నారు కాబట్టి తల్లిదండ్రులందరూ కూడా విద్యార్థులను తో పాఠశాలలోకి పంపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్



ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ కుమార్ చారి,మాజీ సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి ఉపాధ్యాయురాలు జ్యోతి,గ్రామ కార్యదర్శి, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ ఇంజనీరింగ్ కాలేజి సంస్థ కబ్జా చేసిన

# అసైన్డ్ భూమినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- పివోటి -1977 చట్టం ప్రకారం అర్హులైన పేదలకు అసైన్డ్ భూమినీ తిరిగి పంచాలి
- ఆ భూమిని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలి
- అసైన్డ్ భూమినీ కబ్జా చేసిన కాలేజి యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - ఏ ఐ ఎఫ్ బి బండారి శేఖర్



**కరీంనగర్ బ్యూరో, జూన్ 17, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలంలో ప్రయివేట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థ యాజమాన్యం కబ్జా చేసిన అసైన్డ్ భూమి పై సమగ్ర విచారణ చేయాలనీ అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని పేదలకు పంచాలని లేదా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలన. హైదరాబాద్ లోని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఎ) కార్యదర్శి ఐఏఎస్ మకరందు గారిని మరియు రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాష్ రెడ్డి గారికి పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ అసైన్డ్ భూములు కబ్జాకు గురైతే ప్రజా ప్రభుత్వం స్వాదినం చేసుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించారాని గుర్తు చేశారు. కావున కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామ పరిధి లోని 574, 576 సర్వే నంబర్లలో దళితులకు ప్రభుత్వం అసైన్డ్ భూమినీ కేటాయించింది. అసైన్డు భూములను మండలంలోని ఓ ప్రయివేటు విద్యాసంస్థ ప్రతినిధులు 11-23 గుంటల భూమిని అసైన్డు భూమి నుంచి కొనుగోలు చేయగా, 3-36 గుంటల భూమిని లీజుకు తీసుకున్నారు. వాస్తవానికి అసైన్డు భూమిని కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం. అసైన్డు భూములను ఎవ్వరైనా కనుగొలు చేసిన, కబ్జాలు చేసిన మరియు భూమి బాదలయింపు చేసిన పివోటి చట్టం -1977 ప్రకారం జైలు శిక్షలు వేయాలని, కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అసైన్డు భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారం సబ్ రిజిస్టర్ లకు లేదని హైకోర్టు తీర్పులు , అసైన్డు చట్టాలు తెలుపుతున్నాయని గుర్తు చేశారు. తిమ్మాపూర్ మండల రెవెన్యూ అధికారులు సదరు సంస్థ ప్రతినిధులకు నోటీసు జారీ చేసి భూమిని స్వాధీనం చేసుకున్నట్లు 2007 లోనే రికార్డుల్లో చూపారు. ఆ తరువాత హైకోర్టును ఆశ్రయించగా తహశీల్దార్ ఆర్డర్ సరైందేనని చెప్పడం, ఆర్డీవో కోర్టును ఆశ్రయించినా 2008లో సంస్థ ప్రతినిధులకు చుక్కెదురైందనీ అన్నారు. జాయింట్ కలెక్టర్ కోర్టును ఆశ్రయించగా 2010లో కింది కోర్టుల తీర్పునే సమర్థించడంతో అక్కడా ప్రయివేట్ సంస్థ ప్రతినిధులకు భంగ పాటు ఎదురాయిందని అన్నారు. అదీకాకుండా అసైన్డు భూమిని రెగ్యులరైజ్ చేసుకునేందుకు సంస్థ ప్రతినిధులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారనీ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రెగ్యులరైజ్ చేయవద్దని డిమాండ్ చేశారు. అసైన్డు భూములు పీవోటీ 1977 చట్టం కింద అసైన్డు భూమి బదలాయింపు చేయరాదని రెగ్యాలరైజ్ కూడా చేయరాదాని అన్నారు. అధికారులు అసైన్డు భూమిని స్వాధీనం చేసు కోకపోగా... ఫిర్యాదులొచ్చినా అటు వైపు కన్నెత్తి చూడకదా పోవడం సిగ్గు చెటని విమర్శించారు. ఇప్పటికైనా ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థ యాజమాన్యం కబ్జా చేసిన తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామ పరిధి లోని 574, 576 సర్వే నంబర్లలోని అసైన్డ్ భూమిని తిరిగి నిరుపేదలైన దళితులకు ఇవ్వాలని లేదా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల కోసం వినియోగించాలని డిమాండ్ చేస్తునమాని తెలిపారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన

**అంగన్వాడి కేంద్రాన్ని తెరిచిన ఐసిడిఎస్ అధికారులు**

**కొనరావుపేట:జూన్17(ప్రజా జ్యోతి):** తెరుచుకొని అంగన్వాడి"అనే శీర్షికను ప్రజా జ్యోతి వార్తాపత్రికలో వార్తా కథనం ప్రచురించగా ఐసీడీఎస్ అధికారులు స్పందించారు. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ ను ఓపెన్ చేశారు. రాజన్న గొల్లపల్లి అంగన్వాడి టీచర్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయా లేకపోవడంతో చిన్నారులకు ఇబ్బంది కలుగుతుందని పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. గత ఆరు నెలలుగా అంగన్వాడి కేంద్ర%శీ% మూసి ఉండడంతో చిన్నారులు గర్భిణీలు బాలింతలు అంగన్వాడి ద్వారా అందె పోషకాహారం అందకుండా పోయిందని వాపోయారు.




ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇన్చార్జి టీచర్ కాకుండా సెంటర్ కు పర్మనెంట్ గా టీచర్,ఆయాలు నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

